మహా సిటీ
నమస్తే NRI .నెట్
The Global Digital Telugu News Paper for NRI's
డిసెంబరు, 2025 సంపుటి 15 , సంచిక 7
www.namastenri.net
North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc

ASBL LOFT
ASBL LOFT



# EVERYDAY LIVING MADE EASY

A NEIGHBOURHOOD EFFORTLESSLY CONNECTED WITH REST OF THE CITY

ASBL LOFT

LUXURY 3BHKS AT ₹1.89 Cr

## Nearby Landmarks

- LARGEST GOOGLE OFFICE
- LARGEST AMAZON OFFICE
- CONTINENTAL HOSPITAL
- WIPRO CIRCLE
- KEYSTONE INTERNATIONAL SCHOOL
- MYSCAPE JUNCTION




20+ IT Parks

8+ International Schools

11+ Entertainment Zones

5 mins from — ORR, ISB Road & Wipro Circle

10 mins from — Hitec City

15 mins from — Raidurg Metro Station

30 mins from — Airport

080 471 09111

https://asbl.in/loft

TS RERA: P02400006761

మహా సిటీ

# నమస్తే NRI.నెట్

The Global Digital Telugu News Paper for NRI's

Merry Christmas

డిసెంబరు, 2025 సంపుటి 15 , సంచిక 7

www.namastenri.net

North America - Singapore - Dubai - UAE - UK - Malaysia - Australia.. etc




రష్యాతో బంధం మరింత బలోపేతం... మోదీ-పుతిన్ మధ్య చర్చలు...ఒప్పందాలు 6వ పేజీలో...




తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో పెట్టుబడుల వెల్లువ 9వ పేజీలో...




ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటాం.. డల్లాస్ లో మంత్రి నారా లోకేష్ 8వ పేజీలో...



ఈసారి సంక్రాంతి విజేత ఎవరో... 17వ పేజీలో...



నైటా నూతన అధ్యక్షుడిగా రవీందర్ కోడెల 14వ పేజీలో...




కొలరాడోలో నాట్స్ విభాగం ప్రారంభం 16వ పేజీలో...


LAKESCAPE™
RERA NO. P02400005724
CANDEUR
Build with Honesty
Where everyday living feels like a
Quiet Retreat
47 Floors
Towering Community
3 & 3.5 BHK
Luxury Apartments
1,909 - 2,416
Sq. Ft.
₹1.7 Cr*
Onwards
Next to
Chirec International School
T&C Apply*
1,00,000 Sq. Ft. Grand Clubhouse - G+11 Floors
Clubhouse Amenities:
• Kids' Pool
• Spa & Salon
• Yoga & Aerobics Studio
• Indoor Games
• Mini Theatre
• Gym and Sauna
• Mini Banquet Hall
• Pre-Primary School
• Family Restaurant
• Swimming Pool
• Suites and Terrace Garden
• Grocery Store
• Pharmacy
• Doctor's Room
• ATM
Outdoor Fitness Zone
Outdoor Games Arena
Enquire For More:
+91 81110 71116
Kondapur, Hyderabad
A rare blend of calm surroundings and city convenience
Scan for Website


Skyline
CANDEUR
Build with Honesty
THE
ONE
ABOVE
South India's
Tallest Residential
Towers
59
FLOORS
4 BHK
SKY VILLAS
FROM
6,520-11,999
SQ. FT.
Financial
District
8.47 CR*
Onwards
TS RERA No.: P02400005946
Contact: +91 80966 99699

మహా సిటీ
RNI APTEL/2010/34498
Voume:15 Decmber : 2025 Issue:7

Chief Editor, Printer, Publisher
**Kalidevi Subba Rayudu**
mahacityeditor@gmail.com

Associate Editor
**Kalidevi Madhavi**

Manager Advertising
**K Pavan Kumar**
**M Venkat Rao**

Production
**Gokul Grapixs**
gokulgrapixs@gmail.com

**MAHA CITY**
D.No.22. Flat 101,
Madhuranagar, Ameerpet
Hyderabad-38

Printer
**Karshak Art Printers**
Vidya Nagar, Hyderabad-44



# రష్యాతో బంధం మరింత బలోపేతం... మోదీ-పుతిన్ మధ్య చర్చలు...ఒప్పందాలు

భారత్-రష్యా దేశాలు తమ మైత్రీ బంధాన్ని 'ఆర్థిక' పునాదులపై మరింత పటిష్ఠంగా మార్చుకోవాలని నిర్ణయించుకున్నాయి. ఇందుకోసం ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాలను ఇంకా బలోపేతం చేసుకోవాలని నిర్ణయించాయి. ఆ దిశగా ఐదేళ్ల కాలానికిగాను '2030 ఆర్థిక కార్యక్రమం' ప్రణాళికకు తుదిరూపునిచ్చాయి. భారత పర్యటనకు వచ్చిన రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దిల్లీలోని హైదరాబాద్ హౌస్‌లో జరిపిన శిఖరాగ్ర సమావేశంలో ఇరు దేశాల మధ్య మొత్తం 11 కీలక ఒప్పందాలు కుదిరాయి. ఆరోగ్యం, ఆహార భద్రత, నౌకాయానం, ఎరువులు, విద్య, భారత్ నుంచి రష్యాకు నిపుణులైన కార్మికుల వలస తదితర రంగాల్లో పరస్పర సహకారం పెంపునకు ఇవి దోహదపడనున్నాయి. మాస్కోతో వాణిజ్య లోటును పూడ్చుకోవడంలో దిల్లీకి సాయపడనున్నాయి. భౌగోళిక రాజకీయాలు ఎన్నెన్నో కుదుపులకు లోనైనప్పటికీ.. భారత్-రష్యా స్నేహం ధ్రువతారలా నిరంతరం వెలుగులీనుతూనే ఉందని పుతిన్‌తో భేటీలో మోదీ వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్ యుద్ధానికి శాంతియుత మార్గాల్లో ముగింపు పలకాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు. భారత్-రష్యా బిజినెస్ ఫోరమ్‌లోనూ మోదీ, పుతిన్ పాల్గొన్నారు. పుతిన్‌కు ప్రధాని మోదీ  శాంతి సందేశం ఇచ్చారు. ఇది శాంతియుగం.. భారత్ శాంతిపక్షమేనన్నారు. భారత్-రష్యా మధ్య 25 ఒప్పందాలు జరగనున్నాయని మోదీ అన్నారు. భారత్‌కు రష్యా నిజమైన స్నేహితుడన్న ప్రధాని మోదీ.. పుతిన్ విజన్‌ను అభినందించారు. పుతిన్‌కు రాష్ట్రపతి భవన్ వద్ద భారత త్రివిధ దళాలు లాంఛనంగా స్వాగతం పలికాయి. పుతిన్‌ను రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధాని మోదీ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం హైదరాబాద్ హౌస్‌లో సదస్సులో పాల్గొన్నారు. ఇదే భవనంలో పుతిన్‌కు, ఆయన ప్రతినిధి బృందానికి మోదీ విందు ఏర్పాటు చేశారు. సదస్సు తర్వాత ఇద్దరు నేతలు ఒక ఉమ్మడి ప్రకటన విడుదల చేశారు. అలాగే రష్యా ప్రభుత్వం ఆధ్వర్యంలోని న్యూ ఇండియా చానల్‌ను పుతిన్ ప్రారంభించారు. భారత్ మండపంలో ఫిక్కి, రాస్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించే వ్యాపార సదస్సులో మోదీ, పుతిన్ పాల్గొన్నారు.

**భారత్-రష్యా మధ్య కీలక ఒప్పందాలు :**

భారత్-రష్యాలమధ్య కీలక ఒప్పందాలు జరిగాయి.  రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనలో భాగంగా పలు కీలక ఒప్పందాలపై సంతకాలు చేశారు. వివిద రంగాల్లో పరస్పర సహకారానికి ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. ఇరు దేశాల మధ్య సహకారం వలస విధానంపై ఒప్పందంతో పాటు, ఆహార భద్రత, వైద్య, ఆరోగ్య రంగాలపై ఒప్పందం, కెమికల్ ఫెర్టిలైజర్స్ సరఫరాపై ఇరు దేశాల మధ్య ఒప్పందం, సముద్ర ఆహార ఉత్పత్తులపైనా ఒప్పందాలు జరిగాయి. దీనిలో భాగంగా భారత్ ప్రధాని నరేంద్ర మోదీ-రష్యా అధ్యక్షుడు పుతిన్‌ల సంయుక్త మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ముందుగా భారత ప్రధాని మోదీ మాట్లాడుతూ.. భారత్-రష్యాల మధ్య కీలక ఒప్పందాలపై కీలక సంతకాలు జరిగాయన్నారు. 'పుతిన్ నేతృత్వంలో భారత్-రష్యాల సంబంధాలు మరింత బలోపేతం అయ్యాయి. గత ఎనిమిది దశాబ్దాలలో అనేక సవాళ్లను ఎదుర్కొన్నాం.భారత్-రష్యాల మధ్య స్నేహం శాశ్వతంగా ఉంటుంది. రష్యా ఎప్పట్నుంచో మనకు మిత్రదేశం. 2030 వరకూ ఇరు దేశాల మధ్య అనేక ఆర్థిక సహకార ద్వైపాక్షిక ఒప్పందాలు జరిగాయి. ఇరు దేశాల ఆర్థిక సంబంధాలు శిఖరాగ్రానికి చేరతాయి' అని స్పష్టం చేశారు. అనంతరం పుతిన్ మాట్లాడుతూ.. ' నాకు అపూర్వ స్వాగతం పలికిన భారతీయులందరికీ కృతజ్ఞతలు. భారత ఆతిథ్యం సంతోషాన్ని ఇచ్చింది. భారత్-రష్యాల మధ్య సహృద్భావ వాతావరణం. నేను మోదీతో అంతర్జాతీయ అంశాలను షేర్ చేసుకున్నా. ఆర్థిక, భద్రత తదితర అంశాలపై అభిప్రాయాలను పంచుకున్నాం. అనేక అంశాలపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి.. మోదీతో నిర్మాణాత్మక చర్చలు జరిగాయి. భారత్, రష్యాల మధ్య రవాణా అనుసంధానం పెంచడం మా లక్ష్యం. మేకిన్ ఇండియాకు మా మద్యతు ఉంటుంది. భారత్‌కు చమురు సరఫరాను కొనసాగిస్తాం' అని తేల్చి చెప్పారు పుతిన్.








**5 ICONIC** TOWERS

**3 BHK** LUXURY HOMES

**1824 - 2656** SQ. FT.

**EV CHARGING** PROVISION FOR ALL APARTMENTS

**1.85 CR*** ONWARDS

## HANDOVER STARTING SOON






**Clubhouse Amenities:**

- Table Tennis
- Billiards
- Yoga Room
- Steam & Sauna Room
- Restaurant
- Conference Room
- Gym
- Home Theater
- Barbecue Zone
- Indoor Swimming Pool
- Spa & Saloon
- Work Stations
- Grand Entry
- Aerobic & Dance Room

Scan for Website

Enquire For More:
+91 7997 555 555

Serilingampally, Hyderabad
A rare blend of calm surroundings and city convenience

# ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుంటాం.. డల్లాస్ లో మంత్రి నారా లోకేష్




ప్రతిపక్షంలో అండగా నిలిచిన ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం, మా కుటుంబానికి మీరు కొండంత బలం ఇచ్చారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. అమెరికా డల్లాస్ లోని కర్టిస్ కల్ వెల్ సెంటర్ లో నిర్వహించిన తెలుగు డయాస్పోరా సమావేశంలో మంత్రి నారా లోకేష్ పాల్గొన్నారు. ముందుగా శ్రీ హరిహరపీఠం వేదపండితులు మంత్రి లోకేష్ కు వేదాశీర్వచనాలు అందించారు. అనంతరం ప్రవాసాంధ్రులను ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ ప్రసంగిస్తూ.... ఈ సమావేశానికి విచ్చేసిన నాకు ప్రాణ-సమానమైన తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు, జనసేన, బీజేపీ కార్యకర్తలకు నా హృదయపూర్వక నమస్కారాలు. నేను అమెరికాలో నాలుగేళ్లు అండర్ గ్రాడ్యుయేషన్ చేశాను, రెండేళ్లు వాషింగ్టన్ డీసీలోని వరల్డ్ బ్యాంక్ పనిచేశాను. మరో రెండేళ్లు స్టాన్ ఫోర్డ్ లో ఎంబీయే చేశాను. ఈ దేశంలో సుమారు తొమ్మిదేళ్లు ఉన్నాను. కానీ ఎప్పుడూ జరగని సంఘటన ఈ రోజు జరిగింది. నేను ఎయిర్ పోర్ట్ నుంచి బయటకు వస్తుండగా ఆరుగురు పోలీసులు వచ్చారు. వారు నన్ను ఇక్కడ ఆగండి అని చెప్పారు. బయట చాలా రద్దీగా ఉంది, మీరు బయటకు వెళ్లేందుకు పర్మిషన్ లేదు అని చెప్పారు. డల్లాస్ లో అడుగుపెట్టిన దగ్గర నుంచి ఈ రోజు ఈ కార్యక్రమం వరకు నాకు ఇంతపెద్ద ఘనస్వాగతం పలికిన మీ అందరికీ నా హృదయపూర్వక ధన్యవాదాలు.

**ప్రవాసాంధ్రులను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటాం..**

అమెరికాలో ఉన్నానా, ఆంధ్రప్రదేశ్ లో ఉన్నానా అనే అనుమానం వచ్చింది. మీ ఉత్సాహం, జోష్ చూస్తుంటే.. నా యువగళం పాదయాత్ర రోజులు గుర్తుకువస్తున్నాయి. ఆనాటి పాలకులు నన్ను అడుగడుగునా అడ్డుకున్నారు. నడవనివ్వలేదు, మైక్ లాక్కున్నారు,



స్టూల్ లాక్కున్నారు. అయినా మన వాళ్లు తొడగొట్టి, తగ్గేదేలేదు అని ఆనాడు ఎలాగైతే చెప్పారో, అదే విధంగా ఈ రోజు నాకు అంత ఘనస్వాగతం పలికారు. ఇక్కడ చాలామంది నాకు ప్రతిపక్షం రోజుల నుంచి పరిచయం ఉన్నవారు ఉన్నారు. వారిని చూసినప్పుడు ఆ రోజులు గుర్తుకువస్తున్నాయి. మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని కాపాడే బాధ్యత మీ లోకేష్ తీసుకుంటాడు. అమెరికాలో, హైదరాబాద్ లోని స్టేడియంలో నిర్వహించిన గ్రాటిట్యూడ్ కార్యక్రమానికి సుమారు 45వేల మంది వచ్చి మాకు అండగా నిలబడ్డారు. ధైర్యం ఇచ్చారు. ఈ వేదికపై నిల్చొని మాట్లాడుతున్నానంటే మీరు అండగా నిలవడం వల్లే.

**ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు**

ఈ మీటింగ్ చూసిన తర్వాత టీమ్ 11కి నిద్ర పట్టదు. తెలుగువారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి పరిచయం చేసిన వ్యక్తి ఎన్టీఆర్ గారు. సంక్షేమాన్ని భారతదేశానికి పరిచయం చేసిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. గతంలో మనల్ని మదరాసీలు అనేవారు. మదరాసీలు కాదు.. తెలుగువాళ్లం ఉన్నామని దేశానికి చాటిచెప్పిన వ్యక్తి అన్న ఎన్టీఆర్. అభివృద్ధికి బ్రాండ్ అంబాసిడర్ సీబీఎన్ గారు. అభివృద్ధి చేసి ఎన్నికల్లో గెలవవచ్చని నిరూపించిన వ్యక్తి చంద్రబాబు గారు. ఐటీ చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయని చంద్రబాబు గారు చెబితే.. కంప్యూటర్లు అన్నం పెడతాయా అని ఆనాటి ప్రతిపక్ష నేతలు ఎగతాళి చేశారు. ఇప్పుడు మిమ్మల్నందరినీ అడుగుతున్నా.. కంప్యూటర్ అన్నం పెడుతోందా అని. హైదరాబాద్కు పెద్దఎత్తున ఐటీ కంపెనీలు తీసుకువస్తే విమర్శించారు. మీరొక్కసారి హైటెక్ సిటీకి వెళితే.. గుర్తుపట్టలేని పరిస్థితి.

**చంద్రబాబునాయుడు గారు దార్శనిక నాయకుడు**

చంద్రబాబు గారు ఐటీని పరిచయం చేసిన తర్వాత ఈ రోజు బెంగళూరుకు హైదరాబాద్ పోటీ ఇస్తోంది. చంద్రబాబు గారి వయసు 75 ఏళ్లు. 20 ఏళ్ల కుర్రాడిలా పరిగెడుతున్నారు. ఆయన స్పీడ్ ను ఇంకా అందుకోలేకపోతున్నా. ఏదో ఒకరోజు ఆయన స్పీడ్ కు దరిదాపుల్లోకి వస్తానని భావిస్తున్నా. గతంలో ఐటీ, ఇప్పుడు క్వాంటం టెక్నాలజీ. ఆయన ముందుచూపు ఉన్న నాయకుడు. తెలుగుజాతికే అది ఒక అదృష్టం.

**ప్రవాసాంధ్రుల మద్దతుతో కూటమి సూపర్ హిట్**

అందరూ మిమ్మల్ని ఎన్ఆర్ఐలు అని అంటారు. కానీ మీరు ఎంఆర్ఐలు. మోస్ట్ రిలయబుల్ ఇండియన్స్. మీరు అమెరికాకు వచ్చి దశాబ్దాలు గడిచినా మీ మనసు ఎప్పుడూ ఆంధ్ర రాష్ట్రం వైపు, మీ ఊరివైపు ఉంటుంది. ఊరి ప్రజలకు అండగా నిలవాలని ఎప్పుడూ ఆలోచిస్తారు. చంద్రబాబు గారిని అక్రమంగా అరెస్ట్ చేసినప్పుడు పెద్దఎత్తున బయటకు వచ్చి మాకు అండగా నిలిచారు.

**స్పీడ్‌కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్‌గా మారింది**

దేశంలో అనేక రాష్ట్రాల్లో డబుల్ ఇంజన్ సర్కార్ లు ఉన్నాయి. ఒక్క ఏపీలోనే డబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ సర్కార్ ఉంది. కేంద్రంలో ప్రధాని మోదీ గారి నాయకత్వం, ఏపీలో చంద్రబాబు గారి నాయకత్వం, మరో వైపు నాకు అన్నసమానమైన పవనన్న నాయకత్వంతో మనం ముందుకు వెళ్తున్నాం. ఈ రోజు స్పీడ్ కు ఆంధ్రప్రదేశ్ బ్రాండ్ అంబాసిడర్ గా మారింది. 2019 నుంచి 2024 వరకు మేం ఏపీ నుంచి వచ్చాం అని చెప్పుకునేందుకు సిగ్గుపడే వాళ్లం. ఈ రోజు అన్ని రంగాల్లో ఏపీ స్పీడ్ గా ముందుకు వెళ్తోంది. ఒకే రాష్ట్రం-ఒకే రాజధాని, అభివృద్ధి వికేంద్రీకరణ మా నినాదం. అనంతపురం జిల్లాను ఆటోమోటివ్ హబ్ గా చేశాం, కర్నూలులో పెద్దఎత్తున రెన్యూవబుల్ ఎనర్జీని ప్రోత్సహిస్తున్నాం, అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు తీసుకువస్తున్నాం. చిత్తూరు, కడపకు ఎలక్ట్రానిక్స్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్స్, నెల్లూరు జిల్లాకు డైవర్సిఫైడ్ మాన్యుఫ్యాక్చరింగ్, సోలార్ సెల్ మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువచ్చాం. ప్రకాశంను సీబీజీ హబ్ గా తయారుచేస్తున్నాం. కృష్ణా, గుంటూరులో రాజధానితో పాటు క్వాంటమ్ కంప్యూటర్ తీసుకువస్తున్నాం. ఉభయ గోదావరి జిల్లాల్లో ఆక్వాను పెద్దఎత్తున ప్రోత్సహిస్తున్నాం. రిఫైనరీలు, అనేక మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు తీసుకువస్తున్నాం. ఉత్తరాంధ్రకు వచ్చేసరికి ఐటీ, ఫార్మా, మెడికల్ డివైసెస్ మాన్యుఫ్యాక్చరింగ్ తో పాటు ఆర్సెల్లర్ మిత్తల్ స్టీల్ ప్లాంట్ ను కూటమి ప్రభుత్వం తీసుకువస్తోంది. 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యం. యువగళం పాదయాత్ర చేస్తున్నప్పుడు గంగాధర నెల్లూరులో రోడ్డు పక్కన బజ్జీలు విక్రయించే మోహన అనే మహిళను కలిశాను. ప్రభుత్వం నుంచి ఏం ఆశిస్తున్నారని అడిగినప్పుడు.. తన ఇద్దరు పిల్లలకు ఉద్యోగాలు కల్పిస్తే చాలని ఆమె చెప్పారు. కూటమి ప్రభుత్వం ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పించాలని ఆ రోజే నిర్ణయించుకున్నా. మేం తిరగని దేశాలు లేవు. గత 17 నెలల్లో రూ.20 లక్షల కోట్ల పెట్టుబడులు, తద్వారా 16 లక్షల మందిగి ఉద్యోగాలు కల్పించేలా ఒప్పందాలు కుదుర్చుకున్నాం. అవన్నీ వచ్చే మూడు నెలల్లో గ్రౌండ్ చేసే బాధ్యత కూటమి ప్రభుత్వం తీసుకుంటుంది.

ఈ కార్యక్రమంలో ఏపీ ప్రభుత్వ ప్రవాసాంధ్ర వ్యవహారాల సలహాదారు, ఏపీ ఎన్ఆర్టీ సొసైటీ అధ్యక్షులు వేమూరు రవికుమార్, ఎన్ఆర్ఐ టీడీపీ యూఎస్ఏ కోఆర్డినేటర్ కోమటి జయరాం, టెక్సాస్ లోని గార్లాండ్ నగర మేయర్ డైలాన్ హెడ్రిక్, డల్లాస్ టీడీపీ నాయకులతో పాటు పెద్దఎత్తున ప్రవాసాంధ్రులు పాల్గొన్నారు.



# తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో పెట్టుబడుల వెల్లువ







తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఫ్యూచర్ సిటీలో నిర్వహించిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025లో తొలిరోజునే భారీ స్థాయిలో పెట్టుబడులు పెట్టడానికి పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలు ముందుకు వచ్చారు. తెలంగాణలో దాదాపు రూ. 2.43 లక్షల కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వంతో 35 అవగాహన ఒప్పందాల (ఎంఓయూ)లు కుదుర్చుకున్నారు. రాష్ట్ర ఉజ్వల భవిష్యత్తు విజన్ ఆవిష్కరణకు నిర్వహించిన ఈ అంతర్జాతీయ సదస్సు తొలిరోజే ప్రముఖ సంస్థలు పెట్టుబడులు పెట్టడానికి దేశ, విదేశాల ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు ఆసక్తి చూపించారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పరిశ్రమల మంత్రి శ్రీధర్‌బాబు ఆధ్వర్యంలో తొలిరోజు డీప్‌టెక్, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ రంగాల్లో పలు పెట్టుబడుల ఒప్పందాలపై సంతకాలు చేశారు. ఈ పెట్టుబడులు రాష్ట్ర అభివృద్ధికి, భారీగా ఉద్యోగావకాశాల సృష్టికి దోహదపడనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ప్రత్యేకంగా పునరుత్పాదక ఇంధనం, బయో టెక్, సినీ నిర్మాణం, మీడియా, విద్య, టెక్నాలజీ వంటి రంగాల్లో భారీగా పెట్టుబడులు వచ్చినట్లు ప్రకటించింది

భారత్ ఫ్యూచర్‌సిటీలో బ్రూక్‌ఫీల్డ్ యాక్సిస్ వెంచర్స్ కూటమి రూ. 75 వేల కోట్లతో గ్లోబల్ రీసెర్చ్‌అండ్‌డె వలప్‌మెంట్, డీప్‌టెక్‌హబ్ ఏర్పాటుకు ముందుకొచ్చింది. అమెరికా



అధ్యక్షుడు ట్రంప్‌కు చెందిన ట్రంప్ మీడియా అండ్ టెక్నాలజీ గ్రూప్ రూ. 41 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకుంది. హైదరాబాద్‌లో అంతర్జాతీయ మీడియా, స్మార్ట్ టెక్నాలజీ కేంద్రం ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. ఈ మెగా డిజిటల్ మీడియా హబ్ ఏర్పాటుతో వేలాది మంది ఉద్యోగాలు రానున్నాయి. ఈవ్‌రెన్‌యాక్సిస్ ఎనర్జీ రూ. 31,500 కోట్లతో సోలార్ పవర్, విండ్ పవర్‌మెగా ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చింది. పునరుత్పాదక విద్యుత్, ఈవీ ఇన్‌ఫ్రా విస్తరణకు విన్ గ్రూప్ రూ. 27,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం.

ఏరోస్పేస్‌డిఫెన్స్‌రంగాల్లో మెయిన్‌టెనెన్స్, రిపేర్, ఓవర్‌హాల్‌తోపాటు కార్గో విస్తరణకు జీఎంఆర్ గ్రూప్ రూ. 15,000 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకుంది.

బాలీవుడ్ హీరో సల్మాన్ ఖాన్‌కు చెందిన సల్మాన్‌ఖాన్ వెంచర్స్ ఇండస్ట్రీస్‌రూ. 10,000 కోట్లతో రాష్ట్రంలో ప్రత్యేక టౌన్‌షిప్, ఫిల్మ్‌అండ్ టెలివిజన్ స్టూడియో నిర్మించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో వినోద వసతులు కల్పించనుంది. మేఘా ఇంజనీరింగ్‌గ్రూప్ రూ. 8 వేల కోట్లతో సోలార్, పంప్‌డ్ స్టోరేజ్, ఈవీ ప్రాజెక్టులు ఏర్పాటు చేయనుంది.`రెన్యూసిస్, మిడ్ వెస్ట్, అక్షత్‌గ్రీన్‌టెక్ ఎలక్ట్రానిక్స్ హైడ్రోజన్ టెక్ విస్తరణకు రూ. 7,000 కోట్లు పెట్టుబడులు పెట్టనున్నాయి. ఇంటిగ్రేటేడ్ స్టీల్‌ప్లాంట్‌ఏర్పాటుకు కృష్ణా పవర్‌యుటిలిటీస్‌పెట్టుబడి రూ. 5,000 కోట్లు.`ప్రముఖ సంస్థ అతిథత్ హెూల్డింగ్స్ రాష్ట్రంలో 25 కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ప్లాంట్లు నెలకొల్పనుంది. వాటిని స్థాపించేందుకు రూ. 4,000 కోట్లు పెట్టుబడి పెట్టనుంది.`సీతారాం స్పిన్నర్స్‌రూ. 3 వేల కోట్లతో టెక్స్‌టైల్‌యూనిట్ నెలకొల్పనుంది. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ రెండో రోజు.. రాష్ట్రానికి పెట్టుబడుల వరద పారింది.. బ్యాక్‌టు బ్యాక్ మీటింగ్‌లు, వరుసగా మౌ సంతకాలతో రాష్ట్రాన్ని పెట్టుబడుల హబ్‌గా తీర్చిదిద్దేందుకు సీఎం రేవంత్ రెడ్డి పలు కంపెనీలతో చర్చలు జరిపారు. రెండో రోజు మొత్తం రూ.1,11,395 కోట్ల పెట్టుబడులు తెలంగాణకు రావడం రాష్ట్ర అభివృద్ధికి పెద్ద ఊతం కానుంది. ఈ పెట్టుబడులతో కొత్త సంస్థలు.. భారీ స్థాయిలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కూడా రాబోతున్నాయి. గోద్రేజ్ ఇండస్ట్రీస్ గ్రూప్, ఫెర్టిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఓల్డ్‌టైమ్ కాఫీ అండ్ లిమిటెడ్ బేవరేజెస్

ఎగుమతి-ఆధారిత ప్రీమియం ఫ్రీజ్-డ్రైడ్ కాఫీ ప్లాంట్, రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్, కేన్స్ టెక్నాలజీ ఇండియా, జెసికె ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్, భారత్ బయోటెక్, అరబిందో ఫార్మా, గ్రాన్యూల్స్ ఇండియా వంటి సంస్థలు తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు చేసుకున్నాయి. మొత్తంగా తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హిట్ అయిందనే చెప్పవచ్చు.



# ఆటా వేడుకలకు భారీ ఏర్పాట్లు










గత ఇరవై సంవత్సరాలుగా ఆటా వేడుకలు పేరుతో అమెరికా తెలుగు సంఘం ఒక వినూత్న కార్యక్రమాన్ని మొదలుపెట్టి నిర్విరామంగా నిర్వహిస్తుంది. తెలుగు భాష, సాహిత్యాలను ప్రేమిస్తూ విశేష కృషి చేస్తూ వస్తున్నది. ఉమ్మడి తెలుగు రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్లో ప్రారంభమై నేడు రెండు తెలుగు రాష్ట్రాలలోనూ ఆటా వేడుకలు ఘనంగా జరగటం విశేషం. ఆటా సేవల్లో భాగమైన సాహిత్య, సాంస్కృతిక, విద్యా, ఆధ్యాత్మిక, వ్యాపార రంగాల్లాంటి మరెన్నో రంగాల్లో పలు స్ఫూర్తినిచ్చే కార్యక్రమాల ద్వారా ఆటా తన మిషన్ లక్ష్యాలను చేరుకోవడమే కాకుండా, ఆటా తెలుగు తేజాన్ని నాలుగు దిశల విస్తరింప చేస్తూ ఉన్నది. విశ్వఖ్యాతిగా మన తెలుగును బహుళ ప్రచారం చేస్తూ భవిష్యత్తు తరాలను ప్రభావితపరుస్తూ ఉన్నది. తేనెలొలుకు తెలుగు తియ్యదనాన్ని ప్రచారం చేస్తూ తెలుగు మాతృభాష గల ప్రజలను,



మంత్రి శ్రీధర్ బాబుకు ఆటా ఆహ్వానం

భాషాభిమానులను ఆకర్షిస్తూ ఉన్నది. ఒక్క మాటలో చెప్పాలంటే భవిష్యత్తు నిర్మాణానికి ఎంతగానో ఈ ఆటా వేడుకలు ఉపయోగపడుతున్నాయి. ఆటా అధ్యక్షుడు శ్రీ జయంత్ చల్ల గారి సహాయ సహకారాలతో, ఆటా ప్రెసిడెంట్ ఎలెక్ట్ & ఆటా వేడుకల కమిటీ చైర్ శ్రీ సతీష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో ఆటా వేడుకలు డిసెంబర్ 12 – 27 వరకు జరగబోతున్నాయి.

**డిసెంబర్ 12 – రంగా రెడ్డి జిల్లాలో స్కూల్ మౌలిక సదుపాయాల.అభివృద్ధి మరియు సాంస్కృతిక కార్యక్రమాలు**

**డిసెంబర్ 13: – సంగారెడ్డి – ఐఐటీలో స్టార్ట్ అప్ పిచ్**

**డిసెంబర్ 14: – హైదరాబాద్ లో సాహిత్య కార్యక్రమం**

**డిసెంబర్ 16-17: బిజినెస్ సెమినార్స్ – హైదరాబాద్, విశాఖపట్నం**

**డిసెంబర్ 20-23: స్పోర్ట్స్, ఎడ్యుకేషన్ కార్యక్రమాలు , స్కూల్ మౌలిక సదుపాయాల. అభివృద్ధి , వాటర్ ప్లాంట్ మరియు ఉమెన్స్ హెల్త్ క్యాంప్స్.**


**డిసెంబర్ 24-25: పిల్లల కొరకు హెల్త్ క్యాంప్స్ మరియు చారిటబుల్ ప్రోగ్రామ్స్**

**డిసెంబర్ 27: గ్రాండ్ ఫినాలే రవీంద్ర భారతి లో – సాంస్కృతిక కార్యక్రమాలు మరియు ఆటా అవార్డ్స్ ప్రధానం**

రెండు తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల్లో జరిగే అన్ని కార్యక్రమాలని ముగించుకుని హైద్రాబాద్లోని రవీంద్రభారతిలో జరిగే గ్రాండ్ ఫినాలే కార్యక్రమంలో వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో చక్కటి వినోదాన్ని అందించడానికి సిద్ధమవుతున్నారు ఎందరో కళాకారులు. చివరగా రుచికరమైన విందు భోజనంతో ముగియబోయే ఈ వేడుకలు అమెరికాలో బాల్టిమోర్ నగరంలో జులై 31 – ఆగష్టు 2 జరగబోయే ఆటా మహాసభల సన్నాహాల కోసం అందరిలో సరికొత్త ఉత్సాహాన్ని నింపుతుందని చెప్పడంలో ఏ మాత్రం సందేహం లేదు. గత పదేళ్లుగా అమెరికా, భారత్‌లలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్‌ను ప్రోత్సహిస్తూ, వ్యాపారాలకు మద్దతు ఇస్తున్న అమెరికా తెలుగు సంఘం (ఆటా) మరో కీలక కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. తెలుగు రాష్ట్రాల్లో నిర్వహించే ఆటా వేడుకలు-2025లో భాగంగా ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ) హైదరాబాద్, భారత ప్రభుత్వ మైటీ స్టార్టప్ హబ్ (ఎంఎస్ హెచ్) భాగస్వామ్యంతో హైదరాబాద్‌లో ఒక భారీ స్టార్టప్ ఛాలెంజ్ నిర్వహించనుంది. అమెరికా, భారత్‌కు చెందిన పలు వెంచర్ క్యాపిటల్ సంస్థలు, యూఎస్ వ్యాపార యజమానులు, టెక్నాలజీ, బిజినెస్ ప్రొఫెసర్లు పాల్గొననున్నారు. షార్ట్‌లిస్ట్ చేసిన పది స్టార్టప్‌లు డిసెంబర్ 13న ఐఐటీ హైదరాబాద్ క్యాంపస్‌లో తమ ప్రజెంటేషన్ ఇవ్వాల్సి ఉంటుంది. విజేతలైన మొదటి మూడు కంపెనీలకు నగదు బహుమతులు, అమెరికాలో జరిగే తదుపరి పోటీలో పాల్గొనే అవకాశం లభిస్తుంది. షార్ట్‌లిస్ట్ అయిన పది కంపెనీలకూ ఫండింగ్, మెంటర్‌షిప్ లభించే అవకాశం ఉంది. ఈ కార్యక్రమాన్ని ఐఐటీ హైదరాబాద్ తరఫున డైరెక్టర్ ప్రొఫెసర్ మూర్తి, డీన్ ఆఫ్ ఇన్నోవేషన్ ప్రొఫెసర్ మల్లా రెడ్డి సమన్వయం చేస్తున్నారు. భారత ప్రభుత్వ ఎంఎస్‌హెచ్ సీఈఓ డాక్టర్ పన్నీర్‌సెల్వం, మదనగోపాల్ కీలకోపన్యాసం అందించి, ఫైనలిస్ట్ కంపెనీలకు వనరులను అందించనున్నారు.

ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, ప్రెసిడెంట్-ఎలక్ట్ సతీష్ రెడ్డి, స్టార్టప్ చైర్ లాక్స్ చేపూరి, తదితరులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్నారు.


# అమెరికాలో APTA ఆధ్వర్యంలో మనుషుల ప్రాణాలు కాపాడే స్టెమ్ సెల్ డ్రైవ్ కార్యక్రమం




ప్రజల ప్రాణాలను కాపాడే సరికొత్త కార్యక్రమానికి అమెరికన్ ప్రోగ్రెసివ్ తెలుగు అసోసియేషన్ (ఏపీటీఏ) శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా స్టెమ్ సెల్ దాతల నమోదు డ్రైవ్‌లను ప్రారంభించింది. దక్షిణ ఆసియా మూలాలున్న స్టెమ్ సెల్ దాతల సంఖ్యను పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టింది. అమెరికాలోనే లుకేమియా, ఇతర బ్లడ్ క్యాన్సర్ వంటి రోగాలను దీటుగా ఎదుర్కొనేందుకు ఏటా దాదాపు 15 వేల మంది రోగులకు సరిపోలే స్టెమ్ సెల్ దాతల అవసరం ఉందని ఏపీటీఏ తెలిపింది. దక్షిణాసియాకు చెందిన రోగులకు మ్యాచ్ అయ్యేదాతల కొరత తీవ్రంగా ఉన్న నేపథ్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం కీలకంగా మారిందని పేర్కొంది.ప్రాణాలను కాపాడే సంకల్పంతో చేపట్టిన ఈ మిషన్ అమెరికాలో 8 వేలకు పైగా ఏపీటీఏ కుటుంబాలను బలోపేతం చేయనుండటం గర్వకారణమని నిర్వాహకులు తెలిపారు. అట్లాంటాలో గ్లోబల్ స్టెమ్ సెల్ రిజిస్ట్రీ అయిన డీకేఎంఎస్‌తో కలిసి ఏపీటీఏ చేప్టిన ఈ స్టెమ్ సెల్ డోనార్ రిజిస్ట్రేషన్ల డ్రైవ్‌లను ప్రముఖ గాయని సునీత, ఏపీటీఏ అధ్యక్షుడు మధు వుల్లి అధికారికంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ ట్రెజరర్ వెంకట శివ గోక్యాడ, జాయింట్ సెక్రటరీ ప్రియాంక గడ్డం, ధీరజ్ కడియాల, ఐశ్వర్య పాల్గొన్నారు.


# తెలంగాణలో టీటీఏ సేవా డేస్ వేడుకలు


తెలంగాణ అమెరికన్ తెలుగుఅసోసియేషన్ హైదరాబాద్ లోనూ ఇతర ప్రాంతాల్లోనూ టిటిఎ సేవా డేస్ కార్యక్రమాలను నిర్వహిస్తోంది. డిసెంబర్ 8 నుంచి 22వ తేదీ వరకు ఈ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా వికలాంగులకు కృతిమపరికరాల పంపిణీ, మహిళల ఆరోగ్యం, క్యాన్సర్ పై అవగాహన సదస్సు, కమ్యూనిటీకోసం ఆరోగ్య శిబిరాలు, విద్యార్థుల చదువుకు సహాయం, ప్రభుత్వ స్కూళ్ళకుఅవసరమైన సహాయం, గ్రామాల అభివృద్ధికి చేయూత



















వంటి సేవలతోపాటు యూత్ ఎంపవర్‌మెంట్ తదితర కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. అధ్యక్షుడు నవీన్ రెడ్డి మలిపెద్ది, సేవాడేస్ కో ఆర్డినేటర్ విశ్వకంది, డా. నరసింహారెడ్డి దొంతిరెడ్డి, సేవాడేస్ కో కోఆర్డినేటర్ ప్రవీణ్ చింత, ఇండియా సేవాడేస్ కో ఆర్డినేటర్ మధుకర్ రెడ్డి బీరం, మీడియా అండ్ కమ్యూనికేషన్స్ చైర్ దీపికారెడ్డి నల్ల ఈ కమిటీలో ఉన్నారు. సేవా డేస్ అడ్వయిజర్లుగా డాక్టర్ ద్వారకనాథ్ రెడ్డి, సురేష్ వెంకన్నగరి, గణేష్ మాధవ్ వీరమనేని, నరసింహ పెరుక ఉన్నారు. టిటిఎ అడ్వయిజరీ కమిటీ నాయకులు వ్యవస్థాపకులు డాక్టర్ పైళ్ళ మల్లారెడ్డి, చైర్ డాక్టర్ విజయపాల్ రెడ్డి, కో చైర్ డా. మోహన్ రెడ్డి పాటలోళ్ళ, సభ్యులు భరత్ రెడ్డి మందాడి, శ్రీని అనుగుతోపాటు ఇసి కమిటీ నాయకుల పర్యవేక్షణలో ఈ సేవా కార్యక్రమాలను వైభవంగా నిర్వహిస్తున్నారు. డిసెంబర్ 8వ తేదీన అర్వపల్లిలో దంతవైద్య శిబిరం, రక్తదాన శిబిరం, సాధారణ వైద్యశిబిరాలను నిర్వహిస్తున్నారు. తరువాత నెమలిలోని సాయి దేవాలయాన్ని టీటీఏ నాయకులు సందర్శించనున్నారు. రామారెడ్డి, బిక్నూర్ లలో పాఠశాల విద్యార్థులకు స్కూల్ యూనిఫారమ్‌లు, స్కూళ్ళకు బెంచీల పంపిణీ వంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. డిసెంబర్ 10వ తేదీన కరీంనగర్ లోని కేశవపట్నంలో మహిళల ఆరోగ్యం, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్ వంటివి ఏర్పాటు చేశారు. డిసెంబర్ 11వ తేదీన మెదక్ జిల్లా నారాయణఖేడ్ లో ప్రభుత్వ పాఠశాలల దత్తత స్వీకార కార్యక్రమం, డిసెంబర్ 12వ తేదీన హైదరాబాద్ లోని మూసాపేటలో మెడికల్ క్యాంప్, న్యూట్రిషన్ క్యాంప్, డెంటల్ అవేర్ నెస్, స్క్రీనింగ్ ప్రోగ్రామ్, కంప్యూటర్ ల్యాబ్ వంటి కార్యక్రమాలను నిర్వహిస్తారు. డిసెంబర్ 13వ తేదీన హైదరాబాద్ లో ఎఐజీ హాస్పిటల్ లో ఎఐజి హాస్పిటల్ తో కలిసి మెడికల్ కన్వెన్షన్ ను టీటీఏ నిర్వహిస్తోంది. డిసెంబర్ 14న గచ్చిబౌలి స్టేడియంలో 10కె వాక్,రన్ కార్యక్రమం జరుగుతుంది. డిసెంబర్ 15వ తేదీన వరంగల్ జిల్లా హనుమకొండలో మహిళలకు మామోగ్రామ్ పరీక్షలు, వికలాంగులకోసం ఆరోగ్య శిబిరం, పాప్ స్మియర్, రొమ్ము క్యాన్సర్ పరీక్షలు, కంప్యూటర్ల విరాళం వంటి కార్యక్రమాలు జరుగుతాయి. ములుగులోని రాయబందంలో కొత్త స్కూల్ బిల్డింగ్ నిర్మాణం పూజ కార్యక్రమాలు జరుగుతాయి. డిసెంబర్ 16న రంగారెడ్డి జిల్లాలోని హయత్ నగర్ లో కృతిమ అవయవాల పంపిణీ వంటి కార్యక్రమాలను చేపడుతారు. డిసెంబర్ 17న నల్లగొండ గుర్రంపోడులో మహిళల ఆరోగ్యం, క్యాన్సర్ స్క్రీనింగ్ క్యాంప్, ప్రినేటల్స్ కిట్స్ కార్యక్రమాల తరువాత సూర్యాపేట జిల్లా గుంజలూరులో కళావేదిక నిర్మాణం వంటి కార్యక్రమాల్లో టీటీఏ నాయకులు పాల్గొంటారు. డిసెంబర్ 18న నల్లగొండ జిల్లా పెండ్లిపాకల గ్రామంలో కంటి శిబిరం, డిసెంబర్ 19న యాదాద్రి జిల్లా యాదగిరి గుట్టలో డిజిటల్ లైబ్రరీ, వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు వంటి కార్యక్రమాలు జరుగుతాయి. డిసెంబర్ 20న మహబూబ్ నగర్ లో వికలాంగులకు కృతిమ అవయవాల పంపిణీ, డిసెంబర్ 22న రంగారెడ్డి జిల్లా మక్తా గ్రామంలో సిసిటీవి, జిమ్‌పరికరాల ఏర్పాటు కార్యక్రమం జరుగుతుంది. దీంతోపాటు ప్రొస్టెటిక్ లింబ్స్, ట్రై సైకిల్స్, వీల్ చైర్స్ పంపిణీ, గ్రామీణ ప్రాంతాల్లో టాయిలెట్ నిర్మాణం, నీటిప్లాంట్లు, ఎల్ఇడి వీధి దీపాలు వంటి కార్యక్రమాలు జరుగుతాయి.

**తెలంగాణ దశమవార్షికోత్సవాలు**

టిటిఎ ఏర్పడి 10 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా టీటీఏ దశమవార్షికోత్సవాలను కూడా హైదరాబాద్ లో అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు.. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. హైదరాబాద్ లోని మాదాపూర్ లో ఉన్న శిల్పకళా వేదికలో డిసెంబర్ 25వ తేదీన ఈ వేడుకలు జరగనున్నాయి.



# చైనాలో భారత్ నూతన కాన్సులేట్ భవనం ప్రారంభం

చైనాలోని వాణిజ్య నగరమైన షాంఘైలో అధునాతన కాన్సులేట్ భవనాన్ని భారత్ ప్రారంభించింది. ఆ నగరంలో భారత్ కు చెందిన అనేక వ్యాపార సంస్థలు ఉన్నాయి. అక్కడి భారత వ్యాపార వేత్తలకు సేవలు అందించేందుకు ఇది ఉపయోగపడుతుంది. చాగ్నంగ్ జిల్లాలో ప్రఖ్యాత డానింగి సెంటర్లో ఈ కొత్త కాన్సులేట్ ఏర్పాటు అయింది. గతంలో ఉన్న భవనంతో పోలిస్తే ఇది రెట్టింపు పరిమాణంలో వుంటుంది. చైనా లో భారత రాయబారి ప్రదీప్ కుమార్ రావత్ దీన్ని ప్రారంభించారు.

# శ్రీ వెంకప్ప భాగవతులకు GIO అత్యున్నత గౌరవం 'ఉత్తమ సేవా పురస్కారం'

ఖతార్‌లో నివసిస్తున్న విశాఖ వాసి వెంకప్ప భాగవతులను GIO ప్రతిష్టాత్మక బెస్ట్ ఫిలాంత్రఫీ అవార్డు తో సత్కరించింది. గత 20 సంవత్సరాలుగా ఖతార్‌లో నివసిస్తూ సమాజ సేవలో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ కమ్యూనిటీ నాయకుడు మరియు హ్యూమానిటేరియన్ విశాఖ వాసి శ్రీ వెంకప్ప భాగవతుల గారికి, ఖతార్‌తో పాటు అంతర్జాతీయ స్థాయిలో చేసిన సేవల గుర్తింపుగా ఇండోర్, మధ్యప్రదేశ్ లో జరిగిన GIO (గ్లోబల్ ఇండియన్ ఆర్గనైజేషన్) నాల్గవ అంతర్జాతీయ మహాసభలో "ఉత్తమ సేవా పురస్కారం (%Best Philanthropy Award%)" ప్రధానం చేయబడింది. ఈ ప్రతిష్టాత్మక పురస్కారం, ఆయన సామాజిక సేవ పట్ల అంకితభావం, కరుణ మరియు ప్రభావవంతమైన సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా లభించింది. పురస్కారం స్వీకరించిన సందర్భంగా తన హృదయపూర్వక కృతజ్ఞతలను వ్యక్తం చేసిన శ్రీ వెంకప్ప భాగవతుల గారు, "ఈ అవార్డు తన వ్యక్తిగత కృషికే కాకుండా, ఈ ప్రయాణంలో నాతో పాటు నడిచిన సహచరులు, భాగస్వాములు, మార్గదర్శకులు, మిత్రులు మరియు సమాజ సభ్యుల సమిష్టి అంకితభావానికి గుర్తింపు" అని తెలిపారు. GIO ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మరియు నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఈ గుర్తింపు మరియు ఈ గౌరవం నన్ను మరింతగా నేర్చుకునేందుకు, మరిన్ని సేవా కార్యక్రమాలు చేసేందుకు, తనను ప్రేరేపిస్తుందని ఆయన పేర్కొన్నారు. స్థానికంగా మరియు అంతర్జాతీయం గాను సమాజ అభివృద్ధికి పనిచేయడంలో నేను మరింత నిబద్ధతతో ముందుకు సాగుతాను" అని శ్రీ వెంకప్ప భాగవతుల అన్నారు.








# డర్హమ్ తెలుగు క్లబ్ (DTC) కెనడా ఆధ్వర్యంలో ఫ్యామిలీ ఫెస్ట్



కెనడాలోని డర్హమ్ తెలుగు క్లబ్ (డిటిసి) ఆధ్వర్యంలో కార్తీక మాసపు వనభోజనం కాన్సెప్ట్‌తో డిటిసి ఫ్యామిలీ ఫెస్ట్ 2025 కార్యక్రమం అంగరంగ వైభవంగా జరిగింది. టొరంటోలోని మ్యాక్స్‌వెల్ హైట్స్ సెకండరీ స్కూల్, ఓషావా ఆడిటోరియం లో జరిగిన ఈ కార్యక్రమంలో సుమారు 800లకు పైగా తెలుగు కుటుంబాలు ఉత్సాహంగా పాల్గొన్నాయి. ఈ కార్యక్రమానికి వ్యాఖ్యాతలుగా అపర్ణ రంభోట్ల, సంతోష్ కుంద్రు, యువ వ్యాఖ్యాతలుగా ఆశ్రిత పోన్నపల్లి, శిరి వంశికా చిలువేరు, శ్రేయస్ ఫణి పెండ్యాల వ్యవహరించారు. డిటిసి ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు నరసింహారెడ్డి గుత్తిరెడ్డి, రవి మేకల, వెంకటేశ్వర్ చిలువేరు, రమేష్ ఉప్పలపాటి, శ్రీకాంత్ సింగి శెట్టి, గుణశేఖర్ కోనపల్లి, యుగంధర్ చెరుకురి, గౌతమ్ పిడపర్తి, వసుదేవకుమార్ మల్లుల, కమల్ మూర్తి, సర్దార్ ఖాన్ చెరుకుపాలెం, శివరామ్ మోహన్ పసుపులేటిల చేతుల మీదుగా జ్యోతి ప్రజ్వలన జరిగింది. తదుపరి జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల్లో అన్ని వయసుల పిల్లలు, కళాకారులు అద్భుతమైన నృత్యాలు, సంగీత ప్రదర్శనలు, సంప్రదాయ కళారూపాలతో ప్రేక్షకులను అలరించారు. ఈ వేడుకలో డి.టి.సి. కుకింగ్ షో, డి.టి.సి. కిడ్స్ ఫ్యాషన్ షో ప్రత్యేక ఆకర్షణలుగా నిలిచాయి. ఈ సందర్భంగా డిటిసి కల్చరల్ డైరెక్టర్ వెంకటేశ్వర్ చిలువేరు మాట్లాడుతూ మన సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు చేరవేయడంలో ఇలాంటి కార్యక్రమాల ప్రాముఖ్యతను వివరించారు. కెనడాలో నివసిస్తున్న తెలుగు సమాజం చూపుతున్న ఐక్యత, సహకారంపై కృతజ్ఞతలు తెలిపారు. భారత సాహితీ సంపద ఉత్సవాలను కెనడాలో ఘనంగా జరపడం తమ అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈ వేడుకలకు విచ్చేసిన డా.బాబీ యానగావా ఆరోగ్యంపై విలువైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా డిటిసి ఎక్సలెన్సీ అవార్డుల ప్రదాన కార్యక్రమం జరిగింది. డా.బాబీ, డా.శరత్ గుండల, డా.శ్రీవాణి గుండల చేతుల మీదుగా డిటిసి కమ్యూనిటీ సర్వీస్ ఎక్సలెన్సీ అవార్డును ఉషా నడురికి, డి.టి.సి. ఆర్ట్స్ మ్యూజిక్, క్లాసికల్ డాన్స్ ఎక్సలెన్సీ అవార్డును చిన్నారి సిరి వంశిక చిలువేరుకు, డి.టి.సి. ఆర్ట్స్ అండ్ సింగింగ్ ఎక్సలెన్సీ అవార్డును చిన్నారి శ్రేయస్ ఫణి పెండ్యాలకు అందజేసారు. ముగ్గురు అవార్డు గ్రహీతలకూ డీటీసీ తరఫున సత్కారం చేసి, వారి ప్రతిభను అభినందించారు. ఈ కార్యక్రమానికి గ్రేటర్ టోరంటో ఏరియా (జీటీఏ)లో పలు తెలుగు సంఘాల ప్రతినిధులు విచ్చేయగా వారిని సన్మానించారు. ఆయా సంఘాల నుంచి పాల్గొన్న వారిలో డర్హమ్ తెలుగు అసోసియేషన్ (డిటిఎ) నుండి స్వాతి మిర్యాల, ఒంటారియో తెలుగు ఫౌండేషన్ (ఓ.టి.ఎఫ్) నుండి శ్రీ ప్రవీణ్ నీలా, బర్చ్‌మాంట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ (బి.ఎఫ్.సి) నుండి జగపతి రాయల, శ్రీ సూర్య కొండేటి, టొరంటో తెలుగు కమ్యూనిటీ (టి.టి.సి) నుండి విజయ కుమార్ కోట, క్లారింగ్టన్ హిందూ అసోసియేషన్, డర్హమ్ హైదరాబాదీ అసోసియేషన్ నుండి వారి ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని, డర్హమ్ తెలుగు క్లబ్ (డిటిఎ) వారు తెలుగు సమాజానికి చేస్తున్న ప్రయత్నాలను ప్రశంసించారు. డీటీసీ ఫ్యామిలీ ఫెస్ట్ కార్యక్రమంలో తెలుగింటి భోజనం, తినుబండారాలు, తేనీరు విందును సింప్లీ సౌత్ ఉ ఒషావా సౌజన్యంతో అందించారు. ఈ సందర్భంగా డీటీసీ అధ్యక్షుడు శ్రీ నరసింహారెడ్డి గుత్తిరెడ్డి మాట్లాడుతూ తెలుగు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలు నిర్వహించే దిశగా జీటీఏలోని అన్ని సంస్థలూ పనిచేస్తున్నాయన్నారు. తాము చేస్తున్న సామాజిక కార్యక్రమాలకు సహకారం అందిస్తోన్న డీటీసీ కార్యకర్తలు, స్పాన్సర్లకు కృతజ్ఞతలు తెలిపారు.



## డాలస్‌లో నెల నెలా తెలుగు వెన్నెల సాహిత్య సదస్సు

ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం , టాంటెక్స్ సాహిత్య వేదిక నెల నెలా తెలుగువెన్నెల 220 వ సాహిత్య సదస్సు 2025 డాలస్ టెక్సాస్‌లోని సమావేశ మందిరంలో ఘనంగా జరిగింది. మహాకవి వాక్పతిరాజు – సాహితీ విహంగ వీక్షణం అంశం పై ముఖ్య అతిథి శ్రీ పరిమి శ్రీరామనాథ్ ప్రసంగం సాహితీ ప్రియులను విశేషంగా అలరించింది. చిరంజీవి సమన్విత వీనులవిందుగా ఆలపించిన ప్రార్థనా గీతంతో సదస్సు ప్రారంభమైంది. సంస్థ సమన్వయకర్త దయాకర్ మాడా స్వాగత వచనాలు పలికారు. సాహిత్య వేదిక గత 18 ఏళ్లుగా క్రమం తప్పకుండా ప్రతి 3 వ ఆదివారం సాహిత్య కార్యక్రమాలని నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగా తెలుగు భాషా సాహిత్యాలని సుసంపన్నం చేసిన ఎందరో మహామహులు ఈ వేదికని అలంకరించారని తెలిపారు. అలాగే ఎన్నో సాహిత్య ప్రక్రియల ప్రదర్శన జరిగిందని చెప్పారు.రెండేళ్లుగా ఈ కార్యక్రమ నిర్వహణ తనకెంతో తృప్తినివ్వడమే కాక, ఎంతో మంది సాహితీ ఉద్దండులతో సాన్నిహిత్యాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కార్యక్రమం ప్రారంభంలో ఈ నెలలో స్వర్గస్తులైన ప్రముఖ ప్రజా కవి అందెశ్రీ, సంస్థ శ్రేయోభిలాషి స్థానిక వ్యాపారవేత్త అవర్ ప్లేస్ బాబుకు నివాళిగా నిమిషం పాటు అంతా మౌనం పాటించారు. ముఖ్య అతిథి తన ప్రసంగంలో రసజ్ఞత యొక్క ఆవశ్యకతను, తైత్తరీయ ఉపనిషత్తులో ప్రస్తావించిన 22 ఆనందాల వివరాలతో చక్కగా విశదపరిచారు. అలాగే కావ్య పఠన అవసరాన్ని, అది హృదయాన్ని ఎలా కదిలిస్తుందో వివరిస్తూ భవభూతి సమకాలీనుడు యశోవర్మ ఆస్థాన కవి అయిన మహాకవి వాక్పతి రాజు జీవన యానాన్ని, వారి సాహితీ వైభవాన్ని సోదాహరణంగా వివరించారు.సాహితీప్రియులందరినీ భాగస్వాములను చేస్తూ గత 90 మాసాలుగా నిరాటంకంగా నిర్వహిస్తున్న డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి ధారావాహిక



మనతెలుగుసిరిసంపదలు"అందరినీ ఆకట్టుకుంది. తర్వాత ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం టాంటెక్స్ ప్రస్తుత అధ్యక్షులు చంద్రశేఖర్ పొట్టిపాటి తరపున దయాకర్ మాడ, ముఖ్య అతిథికి సన్మాన పత్ర జ్ఞాపికను చదివి వినిపించి ఘనంగా సన్మానించారు. వందన సమర్పణ గావించిన దయాకర్ మాడ సంస్థ పూర్వాధ్యక్షులకూ సంస్థ ఔన్నత్యానికి ఆర్థికంగా తోడ్పడుతున్న దాతలతో పాటూ కార్యక్రమానికి హాజరైన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఫిలోడెల్ఫియాలో భారతీయ విద్యార్థుల కూచిపూడి నృత్య ప్రదర్శన

అమెరికాలోని ఫిలడెల్ఫియాలో భారత సంతతి విద్యార్థులు కూచిపూడి నృత్య ప్రదర్శనతో అలరించారు. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కూచిపూడి సంస్థలో శిక్షణ పొందిన టెక్సాస్, కాలిఫోర్నియా, ఆరిజోనా, ఇల్లినోయీ, పెన్సిల్వేనియా రాష్ట్రాల విద్యార్థులు ఫిలడెల్ఫియాలోని వెస్ట్ చెస్టర్ ఈస్ట్ హై స్కూల్ లో నిర్వహించిన కూచిపూడి ప్రదర్శనలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఇండియన్ కాన్సులేట్ ప్రెస్ అండ్ కల్చర్ అధినేత హెచ్.ఈ. పీయూష్ సింగ్ ప్రారంభించారు. ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కూచిపూడి వ్యవస్థాపకురాలు, ప్రఖ్యాత కళాకారిణి భావనా రెడ్డి వద్ద విద్యార్థులు కొన్నేళ్లు గా వర్చువల్‌గా శిక్షణ పొందారు. ఈ కార్యక్రమంలో వారు ఆమెతో కలిసి ప్రదర్శన ఇచ్చారు. ఈ సందర్భంగా భావన రెడ్డి మాట్లాడుతూ ఈ ప్రదర్శన భారతీయ కళల పట్ల విదేశీయుల్లో ఆసక్తిని కలిగించడానికి సహాయపడుతుందని అన్నారు. తమ విద్యార్థులు ఎంతో శ్రద్ధ, నిబద్ధతతో ఈ ప్రదర్శనలో పాల్గొన్నట్లు వెల్లడిరచారు. ఈ కార్యక్రమం డిసెంబర్ 14న యూట్యూబ్‌లో ప్రసారం చేయనున్నట్లు





తెలిపారు.ఇంటర్నేషనల్ సెంటర్ ఫర్ కూచిపూడి సంస్థను 2020లో భావనా రెడ్డి స్థాపించారు. పద్మభూషణ్ అవార్డు గ్రహీతలు డాక్టర్ రాజా, రాధా రెడ్డి దంపతుల కుమార్తే భావన. తల్లిదండ్రుల వారసత్వాన్ని కొనసాగించేందుకు, కూచిపూడిని మరింత ప్రచారం చేసేందుకు ఈ సంస్థను స్థాపించారు. అమెరికా, బహమాస్, కెనడా, ఐరోపా, యూఏఈ, భారత్‌లోని 30 మంది సభ్యులు దీనికి సహాయ సహకారాలు అందిస్తున్నారు.

## ఎన్నారై రామలింగరాజు మంతెన.. టీటీడీకి భారీ విరాళం

తిరుమల తిరుపతి దేవస్థానానికి మరోసారి భారీ విరాళం అందింది. అమెరికాలో ఫార్మాస్యూటికల్ రంగంలో ప్రత్యేక గుర్తింపు సంపాదించిన పారిశ్రామిక వేత్త మంతెన రామలింగ రాజు, ఈసారి రూ. 9 కోట్లు విరాళంగా సమర్పించారు. ఈ మొత్తం ఆయన కుమార్తె నేత్ర, అల్లుడు వంశీ పేర్లపై టీటీడీకి అందజేశారు. ఈ విరాళాన్ని అదనపు ఈఓ వెంకయ్య చౌదరి, ఎంపీ అప్పలనాయుడు సమక్షంలో టీటీడీ చైర్మన్ బిఆర్ నాయుడు స్వీకరించారు. ఈ సందర్భంగా టీటీడీ చైర్మన్ మాట్లాడుతూ పీఏసీ 1, 2, 3 భవనాల ఆధునీకరణ కోసం మంతెన రామలింగ రాజు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. భక్తులకు మరింత మెరుగైన వసతులను అందించేందుకు ఈ విరాళం వినియోగించబడుతుందని చెప్పారు. ప్రతి రోజు లక్షల్లో భక్తులు తిరుమల చేరుతుండగా, కొత్త సౌకర్యాల అభివృద్ధి అత్యవసరమని, ఇలాంటి సేవాభావం ఎంతో ప్రేరణనిస్తుందని అన్నారు.కాగా గతంలో కూడా మంతెన రామలింగ రాజు టీటీడీకి భారీ విరాళం ఇచ్చారు. 2017లో తిరుమల శ్రీవారికి 28 కిలోల బంగారు సహస్రనామ మాలను అందజేయడం ద్వారా ఆయన దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారు.






## కృష్ణా జిల్లాలో బోర్‌వెల్, వాటర్ పంప్ కోసం తానా రూ. 2 లక్షలు విరాళం

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) శోభనాద్రి పురం గ్రామంలో కొత్త బోర్‌వెల్ మరియు వాటర్ లిఫ్టింగ్ పంప్ సౌకర్యాన్ని ఏర్పాటుచేసింది. రూ. 2 లక్షల విలువైన ఈ ప్రాజెక్ట్ ద్వారా సుమారు 300 ఇళ్లకు శాశ్వత తాగునీటి సౌకర్యం లభించనుంది.



**గ్రామీణాభివృద్ధి పట్ల తానా అంకితభావం:** తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి నాయకత్వంలో ఈ సేవా కార్యక్రమం అమలైంది. గ్రామ ప్రజలకు శుద్ధమైన నీటి సౌకర్యం అందించాలనే లక్ష్యంతో తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి వ్యక్తిగతంగా రూ. 2 లక్షలు విరాళంగా అందించారు.

**ప్రాంత ప్రజాప్రతినిధుల చేత ప్రారంభం:** కొత్తగా ఏర్పాటు చేసిన బోర్‌వెల్ మరియు పంపింగ్ సిస్టమ్‌ను గన్నవరం ఎమ్మెల్యే శ్రీ యార్లగడ్డ వెంకటరావు ప్రారంభించారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ఈ సదుపాయానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇంతకుముందు రోజూ 3 మైళ్ళ దూరం నడిచి నీళ్లు తెచ్చుకునే పరిస్థితి ఇప్పుడు తొలగిపోయింది అని వారు తెలిపారు.

**గ్రామస్తుల హృదయపూర్వక కృతజ్ఞతలు:** తాగునీటి కోసం ఎన్నో ఇబ్బందులు పడిన గ్రామస్తులు, ఈ కీలక అవసరాన్ని తీర్చినందుకు తానాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సదు-పాయం గ్రామంలోని ఆరోగ్య పరిస్థితులను, శుభ్రతను, దైనందిన జీవితాన్ని గణనీయంగా మెరుగుపరుస్తుందని వారు అభిప్రాయపడ్డారు.

**గ్రామీణ పేదల సంక్షేమం కోసం తానా నాయకుల హామీ:** ఈ కార్యక్రమం గురించి మాట్లాడుతూ, తానా అధ్యక్షుడు నరేన్ కొడలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి గ్రామీణ పేద కుటుంబాల జీవనోపాధిని మెరుగుపరచే కార్యక్రమాలకు తానా ఎల్లప్పుడు ముందుంటుందని తెలిపారు.

## తానా ఆధ్వర్యంలో కృష్ణా జిల్లాలో రైతులకు రూ. 20 లక్షల విలువైన పవర్ స్ప్రేయర్లు, పరజాలు పంపిణీ

రైతుల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని, తానా రైతు కోసం కార్యక్రమం ఉత్తర అమెరికా తెలుగు సంఘం (తానా) వీరవల్లిలో ప్రత్యేక సేవా కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించింది. ఈ సందర్భంగా గ్రామంలోని రైతులకు రూ. 20 లక్షల విలువైన పవర్ స్ప్రేయర్లు, పరజాలు మరియు భద్రతా కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమానికి కార్మిక శాఖ మంత్రి శ్రీ వాసంసెట్టి సుభాష్, కృష్ణా జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె. బాలాజీ, గన్నవరం ఎమ్మెల్యే శ్రీ వెంకటరావు యర్లగడ్డ, గన్నవరం మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీ గుడవల్లి నరసయ్య లాంటి ప్రముఖులుహాజరయ్యారు.

**రైతుల కోసం తానా కొనసాగిస్తున్న సంకల్ప సేవ:** తానా అధ్యక్షుడు నరేన్ కొడాలి, ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ లావు, ట్రెజరర్ రాజా కసుకుర్తి నాయకత్వంలో, పురుగుమందులు తగ్గించడానికి ఉపయోగపడే ఆధునిక పవర్ స్ప్రేయర్లు మరియు కోత అనంతరం పంటలను వర్షం, గాలి వంటి సమస్యల నుండి రక్షించే పరజాలు పంపిణీ చేశారు. గ్రామ రైతులు తానా చేస్తున్న సేవా కార్యక్రమాలను ప్రశంసిస్తూ, పేద మరియు మధ్యతరగతి రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాల్లో ఇవి ఎంతో ఉపయోగకరమని అభినందించారు.

**మాతృభూమిపట్ల తానా సేవను ప్రశంసించిన ప్రజా ప్రతినిధులు:** ఈ కార్యక్రమంలో ప్రత్యేక అతిథులుగా పాల్గొన్న నాయకులు, ముఖ్యంగా తానా ట్రెజరర్ రాజా కసుకుర్తి మరియు ఇతర నాయకుల సేవాస్ఫూర్తిని అభినందించారు. భారతీయ రైతుల సంక్షేమం కోసం ప్రవాస భారతీయ సంస్థ చేస్తున్న ఈ సేవ "అమూల్యమైనది, మాతృభూమికి గొప్ప సేవ" అని పేర్కొన్నారు. స్థానిక తానా వాలంటీర్ మరియు రైతు నాయకుడు శ్రీధర్ కలపాల కార్యక్రమాన్ని సమన్వయం చేస్తూ, పాల్గొన్న అందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. రైతులు ప్రపంచాన్ని పోషించే వారు కాబట్టి, ఇలాంటి సేవలు చాలా అవసరమని తెలిపారు. గ్రామంలోని పలువురు రైతులు, రైతు సంఘం నాయకులు శ్రీ అళ్ళ గోపాలకృష్ణ, శ్రీ బుజ్జి గుండపనేని, శ్రినివాస్ వెములపల్లి ఈ కార్యక్రమంలో పాల్గొని తానాకు కృతజ్ఞతలు తెలిపారు.




## నైటా నూతన అధ్యక్షుడిగా రవీందర్ కోడెల




ప్రపంచ వాణిజ్య రాజధాని న్యూయార్క్ నగరంలో స్థిరపడిన తెలుగు, తెలంగాణ ప్రవాసుల సంస్కృతి, సామాజిక ఐక్యతకు కృషి చేస్తున్న న్యూయార్క్ తెలంగాణ తెలుగు సంఘం (నైటా) తమ కొత్త అధ్యక్షుడిని ఎన్నుకుంది. 2026 సంవత్సరానికి గాను సంస్థ నూతన అధ్యక్షుడిగా ప్రముఖ ఫార్మసిస్ట్ రవీందర్ కోడెల ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఏడాది పాటు ఆయన న్యూయార్క్ తెలంగాణ తెలుగు అసోసియేషన్‌కు నాయకత్వం వహించనున్నారు.

అమెరికాలో వేల సంఖ్యలో ఉన్న తెలుగు, తెలంగాణ ఎన్.ఆర్.ఐలు తమ ప్రాంతీయ సంస్కృతిని కాపాడుకుంటూ, ఒక సామాజిక సమూహంగా కలిసి ఉండే లక్ష్యంతో ఆరేళ్ల క్రితం నైటాను ఏర్పాటు చేసుకున్నారు. ఇప్పటివరకూ ఆరుసార్లు ఏర్పాటైన కార్యవర్గాలు వివిధ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాయి. నూతన అధ్యక్షుడు రవీందర్ కోడెల మాట్లాడుతూ గతంలో తాను నైటాలో సెక్రటరీ, వైస్ ప్రెసిడెంట్ వంటి హోదాల్లో చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. కొత్త కార్యవర్గ సభ్యుల సహకారంతో సంస్థ లక్ష్యాలను మరింత ముందుకు తీసుకువెళ్తామని, రానున్న ఏడాదిలో మరింత విస్తృతమైన సామాజిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన ప్రకటించారు.



ఉమ్మడి వరంగల్ జిల్లా, ప్రస్తుత జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని చిట్యాల మండలం వాస్తవ్యులు. బాల్యం నుంచి పదవ తరగతిదాకా అక్కడే చదివారు. ఆ తర్వాత హనుమకొండలో ఇంటర్, డిగ్రీ, కాకతీయ యూనివర్సిటీలో ఆర్గానిక్ కెమిస్ట్రీలో మాస్టర్స్ చేశారు. ఆ తర్వాత ఫెలోషిప్ (%జూ×=%)తో ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీలో పీహెచ్‌డీ చేశారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలోనూ వివిధ వేదికల ద్వారా తన వంతు పాత్ర పోషించారు. ఆ తర్వాత డాక్టర్ రెడ్డీస్ తో పాటు పలు ప్రముఖ సంస్థల్లో పనిచేస్తూ అమెరికా వెళ్లి న్యూయార్క్‌లో స్థిరపడ్డారు. సిటీ కాలేజీ ఆఫ్ న్యూయార్క్ ( మెడికల్ స్కూల్) తో పాటు సౌత్ వెస్టర్న్ మెడికల్ సెంటర్ ప్రముఖ ఫార్మాసిస్టుగా క్యాన్సర్ నివారణ ఔషధాల తయారీలో గుర్తింపు పొందారు.

# జస్టిస్ శ్రీదేవిని సత్కరించిన ఆటా

తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వాడి శ్రీదేవిని అమెరికా తెలుగు సంఘం (ఆటా) ఘనంగా సన్మానించింది. అమెరికాలో పర్యటిస్తున్న జస్టిస్ శ్రీదేవి, వర్జీనియాలో ఆటా ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె న్యాయవాదిగా, న్యాయమూర్తిగా తన అనుభవాలను సభికులతో పంచుకున్నారు. కుటుంబ జీవితాన్ని, న్యాయవ్యవస్థలో వృత్తి జీవితాన్ని సమన్వయం చేస్తూ ప్రైవేటు న్యాయవాదిగా, పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, హైకోర్టు న్యాయమూర్తిగా ఎదిగిన విధానాన్ని వివరించారు. ప్రశ్నోత్తరాల కార్యక్రమంలో భారత న్యాయవ్యవస్థపై ప్రవాస తెలుగువారికి అవగాహన కల్పించారు. వచ్చే ఏడాది జూలై 31 నుంచి ఆగస్టు 2 వరకు బాల్టిమోర్‌లో జరిగే ఆటా 19వ కాన్ఫరెన్స్‌తోపాటు భారత్‌లో ఆటా నిర్వహించబోయే సమావేశానికి జస్టిస్ శ్రీదేవిని సంస్థ ప్రతినిధులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఆటా అధ్యక్షుడు జయంత్ చల్లా, ట్రస్టీల బోర్డు సభ్యుడు విష్ణు మాధవరం తదితరులు పాల్గొన్నారు.



# అట్లాంటాలో ఘనంగా బ్యాడ్మింటన్ ఓపెన్ టోర్నమెంట్




అమెరికాలో అట్లాంటా బ్యాడ్మింటన్ ఓపెన్ 2025 ను ఘనంగా నిర్వహించారు. అట్లాంటాలోని ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీ ఆధ్వర్యంలో నవంబర్ 14, 15, 16 తేదీల్లో ఈ పోటీలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రపంచ ఛాంపియన్, ఒలింపిక్ పతక విజేత పీవీ సింధు ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీవీ సింధు మాట్లాడుతూ యువ క్రీడాకారుల్లో స్ఫూర్తిని కలిగించారు. కఠోర శ్రమ, క్రమశిక్షణ, లక్ష్యసాధనపై తన అనుభవాలను పంచుకున్నారు. వందలాది అభిమానులు ఆటగాళ్లలో ఫొటోలు దిగారు. పలువురు చిన్నారుల ప్రశ్నలకు ఆమె సమాధానమిచ్చారు. పీవీ సింధు రాకతో ప్రాంగణంలోని వాతావరణం ఉత్సాహభరితంగా మారింది. ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీ సభ్యత్వం తీసుకున్న సింధు, వచ్చే ఏడాది అట్లాంటా వచ్చినపుడు ఇక్కడి బ్యాడ్మింటన్ ప్లేయర్లకు శిక్షణ ఇస్తానని ప్రకటించారు. ఈ భారీ క్రీడా ఉత్సవానికి వివిధ ప్రాంతాల నుంచి వందలాది క్రీడాకారులు హాజరయ్యారు. మహిళలు, పురుషులు అనే తేడా లేకుండా అన్ని వయసుల ఆటగాళ్లు దీనికి హాజరయ్యారు. అమెరికాలో అతిపెద్ద బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌గా ఇది చరిత్ర పుటల్లో నిలిచింది. ఫోర్టియస్ స్పోర్ట్స్ అకాడమీ మేనేజ్‌మెంట్ సభ్యులు మాట్లాడుతూ యువ ప్రతిభను వెలికితీయడం, వారికి అంతర్జాతీయ స్థాయి వేదిక ఇవ్వడం తమ ప్రధాన లక్ష్యమన్నారు. క్రీడా ప్రేమికులకు చిరస్మరణీయమైన టోర్నమెంట్ అందించడం తమ ప్రత్యేకత అని తెలిపారు.




# తాల్ ఆధ్వర్యంలో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు

తెలుగు అసోసియేషన్ ఆఫ్ లండన్ (తాల్) ఆధ్వర్యంలో లండన్‌లోని ఫెల్థామ్ అసెంబ్లీ హాల్‌లో ఘనంగా చిల్డ్రన్స్ డే వేడుకలు జరిగాయి. తాల్ కల్చర్ సెంటర్ ( టీసీసీ) విద్యార్థులతో పాటు ఇతర బాలబాలికలు ఇందులో పాల్గొన్నారు. క్లాసికల్ సంగీతం, సంప్రదాయ, సినీ నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. దేశవ్యాప్తంగా నిర్వహించిన తెలుగు వక్తృత పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తెలుగు భాషను ప్రోత్సహించే లక్ష్యంతో ఈ పోటీలు




నిర్వహించారు. దీనిపై తెలుగు మాతృభాషాభిమానులు హర్షం వ్యక్తం చేశారు. ఈ వేడుకకు హౌన్స్‌లో మేయర్ కౌన్సిలర్ ఎమీ క్రాఫ్ట్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. తాల్‌లో సేవలు అందిస్తున్న వాలంటీర్లందరికీ మేయర్ ధన్యవాదాలు తెలిపారు. తాల్ వంటి సంస్థలు వైవిధ్యాన్ని సెలబ్రేట్ చేస్తూ తరువాతి తరానికి ప్రేరణగా నిలుస్తున్నాయి. సంస్కృతిని పోషించే ఇలాంటి కార్యక్రమాలు సాంస్కృతిక భిన్నత్వాన్ని కలిగి ఉన్న లండన్ వంటి మహా నగరానికి ఆయువుపట్టు అని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన వెంకట్ తోటకూర, కల్చరల్ టీమ్‌తో పాటు ఇతర వాలంటీర్లకు కల్చర్ ట్రస్టీ శ్రీదేవి అలెద్దుల కృతజ్ఞతలు తెలిపారు. తాల్ కల్చర్ సెంటర్‌లో నిర్వహిస్తున్న తెలుగు భాషా సాంస్కృతిక పాఠాల గురించి టీసీసీ ట్రస్టీ అశోక్ మడిశెట్టి వివరించారు. క్రిస్మస్, సంక్రాంతి, బ్యాడ్మింటన్, వాలీబాల్ వంటి రానున్న ఈవెంట్లలో అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ రవి సబ్బా, ఇతర ట్రస్టీలు అనిల్ అనంతుల, కిరణ్ కప్పెట, వెంకట్ నీల, రవి మాచెర్ల, సత్య పెద్ది రెడ్డి పాల్గొన్నారు.





# కొలరాడోలో నాట్స్ విభాగం ప్రారంభం

అమెరికాలో తెలుగు వారి మేలు కోసం నిరంతరం కృషి చేస్తున్న ఉత్తర అమెరికా తెలుగు సంఘం నాట్స్ క్రమంగా అమెరికా అంతటా విస్తరిస్తోంది. ఈ క్రమంలోనే తాజాగా కొలరాడోలో నాట్స్ తన విభాగాన్ని ప్రారంభించింది. నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని, నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడిలు కొలరాడో చాప్టర్‌ను అధికారికంగా ప్రారంభించారు. భాషే రమ్యం సేవే గమ్యం నినాదంతో ముందుకు సాగుతున్న నాట్స్ గురించి నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని కొలరాడో నాట్స్ సభ్యులకు వివరించారు. కొలరాడో నాట్స్ విభాగం చేపట్టే సేవా కార్యక్రమాలకు తమ మద్దతు పుష్కలంగా ఉంటుందని నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి తెలిపారు. కొలరాడో నుంచి నాట్స్ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్‌గా అనుదీప్ ఆర్ల బాధ్యతలు స్వీకరించారు. సాటి తెలుగువారికి సేవ చేయాలనే సంకల్పం, అనుదీప్ నాయకత్వ లక్షణాలు కొలరాడోలో నాట్స్ కార్యక్రమాలను ముమ్మరం చేయడంలో దోహదపడతా యని నాట్స్ జోనల్ వైస్ ప్రెసిడెంట్ మనోహర్ మద్దినేని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే నాట్స్ కొలరాడో విభాగం నాయకులను నాట్స్ జాతీయ నాయకత్వం వేదికపై అందరికి పరిచయం చేసింది. ఈ చాప్టర్ ప్రారంభోత్సవ వేడుకలో కొలరాడోతో పాటు చుట్టూ ఉన్న పరిసర ప్రాంతాల నుండి 350 మందికిపైగా తెలుగు వారు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. నాట్స్ కొలరాడో చాప్టర్ ప్రారంభోత్సవ వేడుకలోనే తెలుగు వారికి ఉపయోగపడే అనేక అంశాలపై అవగాహన సదస్సు కూడా నిర్వహించింది. వలసదారుల మద్దతు, ఆరోగ్యం, సంక్షేమం, మార్గదర్శకత్వం, వీలునామా, ట్రస్ట్ యొక్క ప్రాముఖ్యత, కుటుంబం, విద్య, యువత, కెరీర్ మద్దతు ఇలా అనేక అంశాలపై తెలుగు వారి ప్రశ్నలకు నిపుణులు చక్కటి సమాధానాలతో వివరించి అవగాహన కల్పించారు. అలాగే కొలరాడో చాప్టర్ నాయకులను నాట్స్ జాతీయ నాయకులు, నాట్స్ కొలరాడో తెలుగు ప్రజలు అభినందించారు.

నాట్స్ కొలరాడో చాప్టర్ నాయకత్వ బృంద వివరాలు ఇవి:

మంజుల కుంటముక్కల – చాప్టర్ కోఆర్డినేటర్

ప్రత్యూష అప్పారసు – జాయింట్ కోఆర్డినేటర్

సత్యజీ చిగురుపాటి – ట్రెజరర్

రోహిణికుమార్ గోమఠం – ఈవెంట్– లాజిస్టిక్స్ చైర్

శిల్పా రాణి బాసోలే – మెంబర్‌షిప్ చైర్

సాయి చరణ్ మారుపూడి – పీఆర్ –మీడియా చైర్

సాయి కృష్ణ దిరిసాల – పీఆర్ – మీడియా కో–చైర్

సింధురెడ్డి రామసహాయం – కమ్యూనిటీ ఔట్రీచ్ చైర్

దివ్య చంద్రిక రాయిల్లా – మెంబర్‌షిప్ కో–చైర్

ఆశిష్ దాకరాపు – నాట్స్ కల్చరల్ చైర్

సమీద్ సామి – ఆడియో–వీడియో కోఆర్డినేటర్

హేమంత్ బోడిపాటి – నాట్స్ విజువల్ కోఆర్డినేటర్

అభిలాష్ రెడ్డి తామటం – నాట్స్ స్టూడెంట్ కోఆర్డినేటర్



# నాట్స్ కనెక్టికట్ చాప్టర్ ప్రారంభం

ఉత్తర అమెరికా తెలుగు సంఘం (నాట్స్ ) తాజాగా కనెక్టికట్‌లో తన విభాగాన్ని ప్రారంభించింది. దాదాపు 200 మందికి పైగా తెలుగు వారు ఈ కనెక్టికట్ చాప్టర్ ప్రారంభోత్సవ వేడుకకు హాజరయ్యారు. నాట్స్ కనెక్టికట్ కో ఆర్డినేటర్‌గా శ్రీమన్నారాయణ ముప్పనేనికి నాట్స్ జాతీయ నాయకత్వం బాధ్యతలు అప్పగించింది. కనెక్టికట్‌లో తెలుగు వారి కోసం నాట్స్ ఇక నుంచి ఎన్నో కార్యక్రమాలు చేపడుతుందని, తెలుగు వారికి ఏ కష్టం వచ్చినా నాట్స్ అండగా ఉంటుందని నాట్స్ చైర్మన్ ప్రశాంత్ పిన్నమనేని అన్నారు. కనెక్టికట్‌లో తెలుగు వారిని కలిపే ప్రతి కార్యక్రమానికి నాట్స్ జాతీయ నాయకత్వం తన సంపూర్ణ మద్దతు అందిస్తుందని నాట్స్ అధ్యక్షుడు శ్రీహరి మందాడి తెలిపారు. కనెక్టికట్ లో నాట్స్ విభాగం తెలుగు వారికి ఎప్పుడూ అందుబాటులో ఉంటుందని నాట్స్ కార్యనిర్వాహక సభ్యులు కిరణ్ మందాడి అన్నారు. నాట్స్ లక్ష్యాలను, సేవలను నాట్స్ జాతీయ నాయకులు వివరించారు. నాట్స్ కనెక్టికట్ చాప్టర్ ప్రారంభోత్సవ వేడుకకు మసాచుసెట్స్, న్యూజెర్సీ చాప్టర్ల నుండి తెలుగు కుటుంబాలు, నాట్స్ సభ్యులు వచ్చి తమ మద్దతు ప్రకటించారు. కనెక్టికట్ నాట్స్ కార్యక్రమాలను ముమ్మరం చేయడంలో తాను శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నాట్స్ కనెక్టకట్ చాప్టర్ కో ఆర్డినేటర్ శ్రీమన్నారాయణ ముప్పనేని అన్నారు.



**నాట్స్ కనెక్టికట్ విభాగ నాయకుల వివరాలు :**

శ్రీమన్నారాయణ ముప్పనేని – కనెక్టికట్ చాప్టర్ కోఆర్డినేటర్,శ్రీనివాస చక్రవర్తి చాలికొండ – జాయింట్ చాప్టర్ కోఆర్డినేటర్,సుదీప్తి ముప్పనేని –మహిళా సాధికారత లీడ్,మాధురి గాండ్ల –సోషల్ మీడియా లీడ్,మోహనకృష్ణ నన్నేబోయిన – ఈవెంట్స్ కోఆర్డినేటర్,శివశంకర్ కందిమళ్ళ – స్పోర్ట్స్ కోఆర్డినేటర్,

రాజేష్ తాడపనేని – కమ్యూనిటీ సర్వీసెస్ కోఆర్డినేటర్.










# ఈసారి సంక్రాంతి విజేత ఎవరో...

టాలీవుడ్ లో మళ్ళీ సంక్రాంతి జోరు కనిపిస్తోంది. ఈసారి కూడా సంక్రాంతికి పలు సినిమాలు రిలీజ్ కానున్నాయి. అందులో పెద్ద సినిమాలు,, చిన్న సినిమాలు ఉన్నాయి. పొంగల్ టైమ్ లో కుటుంబ సమేతంగా సినిమాలకు వెళ్లి సరదాగా ఎంజాయ్ చేస్తుంటారు సినీ ప్రియులు. అప్పుడే చిత్రాలను రిలీజ్ చేస్తే మంచి వసూళ్లను రాబట్టుకోవచ్చని మేకర్స్ కూడా యోచిస్తుంటారు. ముందు నుంచే తమ సినిమాలు.. సంక్రాంతికి విడుదల అంటూ ప్రకటిస్తుంటారు.. ఏటా సంక్రాంతికి మాత్రం బాక్సాఫీస్ వద్ద కచ్చితంగా గట్టి పోటీ ఉంటుంది. అది కామన్ అయిపోయింది. ఈసారి కూడా ఏకంగా ఏడు సినిమాలు.. సంక్రాంతి కానుకగా థియేటర్స్ లో విడుదల కానున్నాయి. టాలీవుడ్ హీరోలు చిరంజీవి, ప్రభాస్, రవితేజ, శర్వానంద్, నవీన్ పొలిశెట్టి వేర్వేరుగా లీడ్ రోల్స్ లో నటించిన చిత్రాలు పొంగల్ స్పెషల్ గా విడుదల కానున్నాయి. అదే సమయంలో కోలీవుడ్ హీరోలు విజయ్ దళపతి, శివ కార్తికేయన్ వేర్వేరుగా నటించిన సినిమాలు కూడా తెలుగు డబ్బింగ్ వెర్షన్ రూపంలో సందడి చేయనున్నాయి. అయితే ఇప్పుడు దాదాపు ఏడు సినిమాలు రిలీజ్ డేట్స్ కూడా ఖరారు అయినట్లు తెలుస్తోంది.

సంక్రాంతి సందడి ప్రభాస్ ది రాజా సాబ్ మూవీతో మొదలవనుంది. ఆ సినిమా జనవరి 9వ తేదీన విడుదల కానుంది. అదే రోజు విజయ్ దళపతి కెరీర్ లో చివరి మూవీగా రూపొందుతున్న జన నాయగన్ కూడా థియేటర్లలోకి రానుంది. ఆ తర్వాత జనవరి 12వ తేదీన చిరంజీవి మన శంకర వరప్రసాద్ గారు మూవీ విడుదల అవ్వనున్నట్లు తెలుస్తోంది. ది రాజా సాబ్, జన నాయగన్ వచ్చిన మూడు రోజుల తర్వాత ఆ సినిమా రిలీజ్ కానుందని సమాచారం. సంక్రాంతికి ఏడు సినిమాలు రిలీజ్ అవుతుండగా.. కేవలం చిరు చిత్రం మాత్రం సోలోగా విడుదల అవ్వనుంది. మన శంకర వరప్రసాద్ గారు తర్వాత రవితేజ నటిస్తున్న భర్త మహాశయులకు విజ్ఞప్తి.. జనవరి 13వ తేదీన రిలీజ్ కానుందని సమాచారం. ఆ తర్వాత రోజు నవీన్ పోలిశెట్టి అనగనగా ఒక రాజు మూవీతోపాటు శివకార్తికేయన్ పరాశక్తి సినిమాలు రానున్నాయట. చివరగా శర్వానంద్ నారీ నారీ నడుమ మురారి సినిమా విడుదలవుతుందని టాక్.












# విలాసానికి చిరునామా... క్యాండూర్ స్కైలైన్




హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో పేరు పొందిన నిర్మాణ సంస్థగా ఉన్న క్యాండూర్ గ్రూప్ వివిధ ప్రాజెక్టులతో, ఆకట్టుకునే నిర్మాణశైలితో ఎంతోమంది కస్టమర్లను ఆకట్టుకుంది. ప్రారంభం నుండి, క్యాండూర్ గ్రూప్ నాణ్యత, శైలి మరియు శాశ్వత విలువను మేళవిస్తూ ఎన్నో అపార్టుమెంట్లను నిర్మించింది. ఎన్నో ప్రాజెక్టులనుచేపట్టడం ద్వారా తనకంటూ ఓ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకుంది. క్యాండూర్ స్కైలైన్ – హైదరాబాద్, క్యాండూర్ లేక్‌స్కేప్ – కొండాపూర్, క్యాండూర్ క్రెసెంట్ – లింగంపల్లి, మరియు క్యాండూర్ ట్విన్స్ – మియాపూర్ వంటి మా ప్రముఖ క్యాండూర్ ప్రాజెక్టులు కంపెనీ ప్రతిభకు నిదర్శనాలుగా నిలుస్తున్నాయి. ప్రతి క్యాండూర్ ప్రాజెక్ట్ కస్టమర్ల విశ్వాసం మరియు పారదర్శకతను పెంపొందించేలా కనిపిస్తుంటుంది. జీవనశైలిని మెరుగుపరచడం. ప్రీమియం 2 లేదా 3 బెడ్‌రూం ఫ్లాట్‌లు అమ్మకం కోసం, కొండాపూర్‌లో లగ్జరీ అపార్ట్‌మెంట్లు, మియాపూర్‌లో ప్రీమియం గేటెడ్ కమ్యూనిటీ అపార్ట్‌మెంట్‌లను అందించడంపై దృష్టి సారించి, మేము నివసించడానికి మాత్రమే కాకుండా, తరతరాలుగా ఆదరించబడే గృహాలను కంపెనీ నిర్మిస్తోంది. గత 15 సంవత్సరాలుగా నిర్మాణరంగంలో ఉంటూ 10,000కుపైగా గృహాలను నిర్మించి వేలాదిమంది కస్టమర్ల నమ్మకాన్ని సంపాదించుకుంది.






**స్కైలైన్ ప్రత్యేకతలు**

క్యాండూర్ వారి స్కైలైన్ హైదరాబాద్‌లోని ఆకాశాన్ని అద్భుతమైన వైభవంతో అలంకరించే నిజమైన విలాసానికి ప్రతీకగా కనిపిస్తుంది. దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తైన ఆకాశహర్మ్యంగా, క్యాండూర్ వారి స్కైలైన్ ఉంటుందని నిర్మాణదారులు పేర్కొంటున్నారు. ఆధునిక నిర్మాణ శైలికి ఒక అపురూపమైన కళాఖండం, ఇది ఉన్నతమైన జీవనశైలి యొక్క భావనను పునర్నిర్వచిస్తుంది. నిర్మాణ వైభవాన్ని ప్రతిబింబించే నాలుగు అద్భుతమైన టవర్లను కలిగి ఉన్న ఈ ఐకానిక్ నిర్మాణం, సాధారణ అనుభూతికి మించిన సంతోషాన్ని అందిస్తుంది. ఒక్కో అంతస్తుకు ఒక ప్రత్యేకమైన స్కై విల్లా ఉండటం వలన, నివాసితులు అసమానమైన గోప్యత, అత్యున్నత స్థాయి జీవనం మరియు ఉత్కంఠభరితమైన దృశ్యాలను ఆస్వాదిస్తారు. ప్రతి 4 బెడ్‌రూమ్ స్కై విల్లా మీ జీవనశైలికి పరిపూర్ణంగా సరిపోయేలా, అసాధారణమైన సౌకర్యం మరియు సొగసును అందించేలా నిర్మితమవుతోంది. క్యాండూర్ గ్రూప్ ద్వారా అభివృద్ధి చేయబడిన, దక్షిణ భారతదేశంలోనే అత్యంత ఎత్తైన నివాస టవర్ అయిన క్యాండూర్ స్కైలైన్, హైదరాబాద్‌లోని ఉత్తమ బిల్డర్‌లలో ఒకటిగా పట్టణ జీవనంలో ఒక కొత్త ప్రమాణాన్ని నెలకొల్పేలా నిర్మితమవుతోంది.. ఎబిసి టవర్‌లతో సహా, ఒక్కో అంతస్తుకు కేవలం ఒకే అపార్ట్‌మెంట్‌తో నాలుగు సూక్ష్మంగా రూపొందించబడిన టవర్లను కలిగి ఉన్న నిర్మాణం ఇది, సాటిలేని గోప్యత మరియు ప్రత్యేకతను అందిస్తుంది. హైదరాబాద్‌లో అల్ట్రా-లగ్జరీ 4 బెడ్ రూం ఫ్లాట్‌లు మరియు స్కైవిల్లాలకు నిలయమైన ఈ ప్రతిష్టాత్మక చిరునామా, సొగసు, ప్రపంచ-స్థాయి రూపకల్పన, మరియు ప్రైవేట్ లాబీలు, ల్యాండ్‌స్కేప్డ్ గార్డెన్స్ మరియు నగర విస్తృత దృశ్యాలతో ఆలోచనాత్మకంగా రూపొందించిన లేఅవుట్‌లను మిళితం చేస్తుంది. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, పుప్పాలగూడలో ఉన్న క్యాండూర్ స్కైలైన్, ఐటీ హబ్‌లు, పాఠశాలలు, ఆసుపత్రులు మరియు వాణిజ్య కేంద్రాలకు సమీపంలో ఉంది. **ప్రతి అంతస్తుకు ఒక స్కై విల్లా, హెలిప్యాడ్‌తో సహా 59 అంతస్తులు, ఆర్‌సిసి షీర్ వాల్ నిర్మాణం, 60,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో సౌకర్యాలు, గాలి మరియు భూకంపాలను తట్టుకునే నిర్మాణాన్ని కలిగి ఉంది, ఇతర వివరాలకు సంప్రదించండి.**

https://candeurskylinehyderabad.com

**CANDEUR SKYLINE**
Financial District, Hyderabad
By Candeur Construction

4 Tallest Towers With Glass Facades
59 Floors + Helipad
Iconic Sky Villa
Breathtaking 360° views of Sky and City
Vastu-Compliant
13 ft. Internal Ceilings
60,000 Sq.ft Clubhouse


Exclusive 4 BHK Residences
₹ 9 Cr* Onwards

ASBL LOFT

# WHY GACHIBOWLI?

Property Rates in Financial District, Gachibowli have increased by **54% in the last 5 years.**

LUXURY 3BHKS
AT ₹1.89 Cr








Growing IT hub in Gachibowli fuels employment growth, driving demand for residential housing.

Gachibowli property rates show a significant rise recently, good for resale and rental opportunities






080 471 09111

https://asbl.in/loft TS RERA: P02400006761


WHAT MAKES ASBL LOFT
'BEST-IN-THE-SEGMENT'
ASBL
LOFT
Massive
55,000 sq. ft.
with World-Class Amenities
HIGHEST in the segment
CEILING HEIGHT
BIGGEST in the segment
LIVING ROOM
ROOM-SIZED
balcony
Scan for Website
080 471 09111
https://asbl.in/loft
TS RERA: P02400006761